
# పెద్దలకు మాత్రమే



## ఉరిటి సులేఖ

# టూప్

తన్ శ్రీ సుందర్, మన్ శ్రీ సుందర్, తూ సుందర్‌తా కి మూరత్ హై మృదుమధురంగా ముఖేష్ గొంతు విన్పిస్తోంది. అది పక్కింట్లోంచని నాకు తెల్సు.

ఆ గళం వెనక దాగివున్న రసహృదయం తన మనోభావాల్ని ఆ విధంగా నాకు తెల్పుతోందనీ తెల్సు. ఆ పాట కేవలం... కేవలం.. నా కోసం మాత్రమే వాల్యూమ్ కొంచంగా పెంచి విన్పిస్తున్నారనీ తెల్సు!

వెల్తురిని మతారంగా దగ్గరకు తీస్కొంటోన్నట్టు చీకటి రేఖలునెమ్మదిగా కమ్ముకొంటోన్నాయి. అటు పూర్తిగా వెల్గులో మిగలలేక అలా అని నలుపుని కలుపుకోలేక సందిగ్ధంలో పడింది ఆ వేసవి కాలపు సాయంకాలం.

మేఘధూళితో కల్సిపోతో మల్లెల మెత్తని వాసన చుట్టూరా అలుముకుంది. ఆ సమయంలో పందిరి మల్లెల్ని కోసే నెపంతో అక్కడికి వస్తానని అతనికి తెల్సు! అందుకే ఆ 'గాన' సందేశం! నే కోయటం పూర్తయింది. మొగ్గల్ని అట్లానే ఒళ్ళో వేస్కొని అరుగుమీద కూచున్నా.

కెరటాలపై తేలుతోన్నట్టు మల్లె మొగ్గలు తారాడుతున్నాయి. తెల్లటి వాయిల్ చీరపై నా వేళ్ళ కదలికలకి దారంతో సరాగ మాడుతూ. నా చూపులు అక్కడ వున్నా నన్ను గమనిస్తోన్న చూపుల్తో మూగ బాసలాడ్తోనే ఉన్నాయి మనో మందిరపు వాకిట నుండి.

ఈ వేళప్పుడే నాకు పూర్తి స్వేచ్ఛ. అంతా లోపల ఎవరి పనుల్లో వాళ్ళు బిజీగా వుంటారు. ఆలోచిస్తో ఆ వరండా వైపు చూసా. ఎప్పటినుండి నన్నే చూస్తోన్నాడో అతను చిన్నగా నవ్వాడు. ఒక్కసారి తత్తరపడ్డా, నేను గతుక్కుమంటం గమనించినట్టు మళ్ళీ గుంభనంగా నవ్వాడు. ఈసారి నా గుండె చప్పుళ్ళు నాకు తెలీకుండానే అతని నవ్వుతో శ్రుతి కల్పినట్టనిపించింది.

లోపలి హడావుడినిబట్టి సాయంత్రపు 'టీ' తయారయినట్టనిపిస్తోంది. అదేదో నేనే తెచ్చుకుంటే సరిపోతుంది. లేకపోతే మళ్ళీ ఎవరో రాటం మా మౌనగీతానికి అంతరాయం కల్గటం. నే వచ్చే సరికి అతనుకూడా 'టీ' కప్పుతో నా కోసమే చూస్తోన్నాడు.

తడబడ్తునే నా అడుగులు కాంపౌండ్ వాల్‌ని సమీపించాయి. చుట్టూ చూడాలంటే భయం. అందుకే ఎటూ చూడకుండా కేవలం అతని కళ్ళల్లోకే చూస్తో అక్కడికి చేరటం ఇక్కడి కొచ్చాకే నా కలవాటయింది.

ఓ మారు చుట్టుపక్కలా చూసి అతనుకూడా అక్కడికి చేరుకున్నాడు. అర్థక్షణంలో వెయ్యోవంతు సమయంలో కొంచం సిప్‌చేసిన టీ కప్పులు చేతులు మారాయి. ఇంట్లో ఎవరికీ అనుమానం రాదు. ఎందుకంటే రెండూ ఓ లాటివే. మళ్ళీ ఎట్లాగూ రేపు ఎవరిళ్ళకు అవి చేరుకుంటాయి కాబట్టి.

గోడమీద లక్కీ స్కీము పాంప్లెట్ ఒకటి ఎగుర్తోంది. బరువుగా పెట్టబడిన రాయి పక్కనుండి చుట్టూ నీరు, ముక్కలు ముక్కలుగా! వెళ్తో వెళ్తో ఒక్కసారి వాటివైపు నన్నుకూడా చూడమన్నట్టు కళ్ళతోనే తెల్పి అతను వెనుతిరిగాడు.

నాకేం అర్థం కాలే. ఏ పని చేస్తోన్నా అదే గుర్తొస్తోంది. ఇంతకీ దానర్థం?

అర్ధరాత్రి దాటుతోంది. అంతా హాయిగా నిద్రోతున్నారు. ఆగి ఆగి గూర్ఖా విజిల్ విన్పిస్తోంది తన ఉనికిని గుర్తు చేస్తో. నేనింకా సాయంత్రపు 'సింబాలిక్ షాట్'ని గూర్చే థింక్ చేస్తోన్న.

నీటి ముక్కల్ని లక్కీ స్కీముతో అన్వయించుకోంటో. నీటి... ముక్కలు... ముక్కలు... అంటే వాటర్ డ్రాప్స్.

"లక్కీ.... స్కీమ్'

మరీ స్కీమ్ సంగతేంటి? స్కీమ్‌తో పనేంలేదు. అంటే 'లక్కీ' తోనే ముడిపడిందంతా. అంటే 'లక్కీ'! ఎస్.... అయ్ కాట్ ఇట్!

"లక్కీ డ్రాప్స్!" అవునా "లక్కీ డ్రాప్స్!" కప్‌లో టీ నిజంగానే లక్కీ డ్రాప్స్! అతని చిలిపితనానికి నవ్వొచ్చింది. హాయిగా నిద్రపోయా

ఇంట్లో పొద్దుటి సందడికి తట్టాల్ని మేల్కొన్నా. రోజూకంటే ఆలస్యమైంది. గబగబా లేచి స్నానం చేసి ఎప్పట్లానే పూజ కోసం పారిజాతాలు కోసే నెపంమీద పెరట్లోకి వెళ్ళా. అక్కడ అతను బ్రష్

---

## సెంటర్ సెన్సేషన్

ఇప్పుడు మీరు సెంటర్ సెన్సేషన్ కథ చదువుతున్నారు. ఈ కథలు పెద్దలకు మాత్రమే ప్రత్యేకించి రాయిస్తున్నవి. సకుటుంబంగా చదువుకునే ఆంధ్రభూమిలో పర్సనల్‌గా చదువుకునే కథ సెంటర్ సెన్సేషన్. (పిల్లలు చదవకూడదని అనుకుంటే) మీరు మాత్రమే చదువుకుని చిన్నవాళ్ళు చదవకుండా జాగ్రత్తపడేందుకు ఒక సౌకర్యం కూడా వుంది. సెంటర్ సెన్సేషన్ కేవలం 'అడల్ట్ స్టోరీ' అనుకున్నవాళ్ళు ఈ కథ నాలుగు పేజీలు 'ఫక్'మని లాగేస్తే పుస్తకంనుంచి వేరై పోతాయి.

ఆ పేజీలని మీరు మంచి మూడ్‌లో వున్నప్పుడు మళ్ళీ చదువుకోడానికి అనుకూలంగా ఇంచక్కగా సెంటర్ సెన్సేషన్ కలెక్షన్‌గా ఫైల్ చేసుకోవచ్చు.

**ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ రెండవ పేజీ చదువుతున్నారు**





చేస్తూ దర్శనమిచ్చాడు. క్లోజప్‌లో సిబాకా స్మయిల్‌తో. 'భుజంమీద పింక్ టర్కిష్ టవల్ అది. నా ఫేవరెట్ కలర్. ఒక్కోసారి అతను చేసే పన్లు చూస్తోంటే ఈ మనిషి డైరెక్ట్‌గా మనసుతోనే మాట్లాడుతాడా అనిపిస్తుంది.

అతనికి మాత్రమే కన్పించేలా చిన్నగా నవ్వి విష్ చేసి కొంగుచాటు మండి.

మధ్యాహ్నం మూడవుతోంది. అతని క్రిస్టల్ వాయిస్ నా కర్ణభేరిని సుతారంగా మీటి నన్ను తట్టి లేపింది. కమ్మని కలల మగత నిద్రని నెమ్మదిగా వదిలించుకొంటో లేచా. ఇంట్లో ఇంకా అంతా నిద్రపోతున్నారు వేసవి అవ్వటంవల్ల

"పరాన్న జీవి" అంటే పాక్షికంగా గానీ, సంపూర్ణంగా గానీ ఇంకో జీవిపై ఆధారపడడం" ఓ ప్రవాహంలా సాగిపోతోంది అతని లెక్చర్. ఫ్లూయింట్ ఇంగ్లీష్‌లో ఎదుటివారి మనసులో అతని ప్రతీ వాక్యమూ ప్రింటవుతోన్నట్టు! ఆ వీధిలో ఎవరికి ఏ డవుట్ వచ్చినా అతని దగ్గరికేవస్తారు. క్లేరిఫై చేస్కోడానికి!

నేనుకూడా ఓ కాలేజ్ స్టూడెంట్‌నయితే ఇప్పుడే పరుగెత్తుకొంటూ అతని దగ్గరికెళ్తే! నవ్వొస్తోంది.

ఆ సాయంత్రం... ఆ మర్నాడు ... అలా ఎన్నో తియ్యటి సాయంకాలాలు గడిచిపోయాయి.

రాత్రి ఏడవుతోంది. అంతా బయట కూచున్నాం చల్లటి గాలి కోసం. మాది ఉమ్మడి కుటుంబం. నేను అందరికీ దూరంగా ఓ మూల చీకట్లో కూచున్నా. ఆ ఏంగిల్‌లో అతను పూర్తిగా నాకు కన్పిస్తాడు. ఎప్పుడూ వాళ్ళ సంభాషణల్లో పాలు పంచుకోడం నా కిష్టం వుండదు. వాళ్ళు కూడా నా ధోరణికి అలవాటు పడ్డారు కాబట్టి నన్ను పట్టించుకోరు. నా పద్ధతి అలవాటయింది కాబట్టి ఏ పూచీ లేదు.

నేవద్దనుకుంటున్నా నా చెవిని సోకాయి పిడుగులాంటి 'ఆ మాటలు!' నాకు లోకమంతా అమావాస్యతో ఆడుకొంటోన్నట్టనిపిస్తోంది.

ఏం చెయ్యాలో పాలుపోడం లేదు శూన్యంలో గిరికీలు కొడ్తోన్నట్టుంది. ఏవో నాలుగు మెతుకులు కెలికి ఆ రాత్రి భోజనం అయిందనిపించాను. అతనికీవార్త ఎలా తెలిపేది? పోనీ ఏదన్నా పార్కులో మీటవుతే. ఎవరన్నా చూస్తే ఇంకేమన్నా వుందా? నీ ఎంత అప్రతిష్ట? పోనీ ఎవరి సహాయాన్నన్నా అర్థిస్తే! వింటానికే అసహ్యంగా వుంది! పోనీ సిగ్గు విడిచి

**ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ మూడవ పేజీ చదువుతున్నారు.**



ఈ రాత్రి అతన్ని కలుసుకుంటే? ఇంతకీ అతనెలా రిసీవ్ చేస్కుంటాడో! ఓ వేళ నన్ను అపహాస్యం చేస్తే! పోనీ హృదయపూర్వకంగా స్వీకరించినా ఆదెవరి కంట్లోనన్నా పడితే? ఇంకేమన్నా వుందా! ఎంత నవ్వుల పాలు? ఎంత పరువు నష్టం! ఇంతకీ అతను ఒప్పుకోంటే అతనితో కలసి జీవింపగలదా? అందర్నీ వదిలేసి వెళ్ళిపోగలదా? ఓ వేళ్ళ అలా తెగించినా 'లేచిపోయిందనే' అపవాదు తప్పా తనకు ఒరిగేదేంటి?

ఆ రాత్రంతా నిద్రలేదు. మర్నాడు పారిజాతల పొద్దు, మల్లెల సంధ్య దాటిపోయాయి. 'టీ' గ్లాసులోకి మారింది. కేవలం చూపుల్తోనే నేను మిగిలిపోయాను. ఇక మిగిలింది ఒకే ఒకరోజు. కనీసం ఈ రోజన్నా నేను ఉపయోగించుకోవాలి.

'పేరసైటిక్ లైఫ్' గురించి ట్యూషన్ కుర్రాడు అర్థమయ్యేలా గట్టిగా చదువుతున్నాడు. జీవితసారం అంతా కాచి వడపోసినట్లయింది. అవును తనిప్పుడో పరాన్నజీవి!

అతని మొహం ఎందుకు కళ తప్పినట్టనిపిస్తోంది. నిజానికి అది నా భ్రమో, సత్యమో తెలీడంలేదు. ఏదో కోల్పోయినట్టు అనుభూతి నా మొహం మీదినుండి అతనిలో రిఫ్లెక్ట్ అయిందేమో అనిపిస్తోంది. విచారంగా ఏదో పాట, కేవలం విషాదం మాత్రమే అర్థమవుతోన్నట్టు! ఏదో అవ్యక్తమయిన దిగుల్తో నా గుండె బరువెక్కింది.

ఈ రోజే ఆఖరి రోజు. ఇంట్లో అంతా సర్దుతున్నారు. నేను అలవాటుగా కాంపౌండ్ వాల్ దగ్గరకు నడిచా. అక్కడ ఓ కాయితం రెపరెపలాడ్తో "వీడ్కోలు నేస్తమా?"!

"ఆటో వచ్చింది. నానమ్మా తొందరగా రా" అరుస్తోంది నా మనవరాలు. తను ఆశించినట్టుగానే 'నేటివ్ ప్లేస్'కి అంత తొందరగా 'ట్రాన్స్‌ఫర్' అవ్వడంతో సంతోషాన్ని పట్టలేక పోతున్నాడు నా పెద్ద కొడుకు. వాడి వెంట నేను ఓ పేరసైట్‌లా!

అన్నింటికీ అతీతమయిన భావమేదో గోడకి అవతల అతని కళ్ళజోడు వెనకనుండి వయసు నీడని తాకని నా పసి మనసుని తడుముతోంది!

"యూ సిట్ బిహైండ్ మై ఆయిస్!" అన్నట్టు.

— వచ్చేవారం మరో సెంటర్ సెన్సేషన్ ✱